# పొలిటికల్ వెడ్డింగ్

## 1

తమ సుపుత్రుడు మనోహర్‌యొక్క ఆకర్షణా శక్తి తెలిసికొని తల్లీ తండ్రీ సంతోషించారు ఈమాటన్నా వ్యవహారం తమదాకారానిచ్చాడనీ, కొడుక్కి లాభించేట్టూ తమకునష్టం లేకుండానూ వ్యవహార నడపాలని అనుకున్నారు క్రిందటిసారి స్వంతలాభం కొంతమానుకు పొరుగువాడికి తోడు పడవోయ్ అనే, మహాకవిగేయం నేర్చి, తన లాభం చూసుకోకండా. ఆస్థానవిద్వాంసుడు, రాజ దర్శనం చేయించినట్లు, పొలిటికల్ పండిట్స్ లీడర్స్ దర్శనాలు చేయించాడు, పర్మిట్లూవుద్యోగాలూ, ప్రమోషన్లూ త్వరగా అందేట్లు చూచాడు మనోహర్. మనోహర్ పేరుకు తగ్గట్టుగా మనస్సు హరించేట్టుగా వుంటాడు. మనోజ్ఞంగా నవ్వుతాడు.

అటువంటి సమయంలో ఒకమ్మాయి తరుచూ కంటబడ్డది దాంతో పప్పులో కాలేశాడు మనోహర్. తెలివిగా ఫ్రీడమ్ కాపాడుకున్నాడు గానీ, సంబంధం స్థిరపరచుకున్నమ్మాయి తేలిగ్గా కనబడింది గానీ, బాదరబందీ లేదని తోచేట్టు చేస్తూ ప్రేమ వెలగబెట్టిందిగానీ, పోను పోను, గుదిబండలాగా అయింది. వాళ్ళవాళ్లు జిడ్డు పట్టించారు. యేదో నేర్పరిగనక మనోహర్ నెగ్గుకొస్తున్నాడు చూపరి కాని ప్రియురాల్ని కూడా రానివ్వడు. లౌక్యంవుపయోగించి పంజరంలో వుంచాడు ప్రేమ పక్షిని.

కనకాంగి గుడికి వెళ్తుంటే అమ్మలక్కలు, మనోహర్ తల్లికి చూపారు. అదే మీఅబ్బాయి మనోహర్ని పెళ్లాడ బోతున్నది.

తల్లిచూసింది పిల్లబావుంది గుమ్మటమల్లెవున్నది తాచు పాములాగా జడా. జరీబుటేదారీ పనిచేసిన మేలిమి కంచిపట్టు చీరలాగావున్నది మామనోహర్ని వరించినమ్మాయి, అని సగం ఒప్పుదల పెల్లడించింది తరవాత నిలబడే లోభిరామాయణం మాట్లాడుతూ వరసకు కనకాంగి మేనగోడలౌతుందని చెప్పింది. చుట్టరికాలు తిరగెశారు అమ్మలక్కలు.

ఇంకే వదినా! ఈమాటునుర్వ ఘ్నంగా పెళ్ళిచేయచ్చు డబ్బు పప్పు బెల్లాంకింద వాడుతున్నాది. చాలాకలుపుగోలు తనంగా, దయగా వుంటుంది పని మంతురాలేగాక. విద్యావతి గూడానూ. పేరు విద్వే అసలు వూరికేనే మార్చుకున్నది నీచెల్లెలు కూతురు చూడు "చిట్టెమ్మ" అని మార్చుకున్నది అలాగా, అని భావగర్భితంగా నవ్వారు.

కొంత కలవరపడింది తల్లి కాని నాచెల్లెలు కూతురికి మొగుడుపోయాడే వున్నమ్మా! ఆస్తి దఖలు పడిందనుకో అన్నది.

దీనికి అంతే కిందటేడు పెళ్లిజరిగితే- యీయేడు కొడుకు గలిగాడు మరసటేడు మొగుడికి దాగివున్న వ్యాధిముదిరి పోయాడు. తర్వాతి యేడుకొడుకును కామెర్లవ్యాధి యెత్తుకు పోయింది. ఆస్తి దిన్నంటిపెటుకుని వున్నది. ఇంకెవరూ వార

సులు లేరనే అంటున్నారు చేసుకో చేసుకో ఇప్పుడిలాటి కోడల్నే తెచ్చుకుని, ఒడిదుడుకులకు దూరమై. ఆర్థికయిబ్బందులు తగ్గించుకుంటున్నారు, అని పూరించారు ప్రోత్సహించారు.

మాఆయన్తో చెప్తా. నామాట కాదనుడులే. అన్నది మనోహర్ తల్లి

## 2

నాగరాజుగార్ని, ఆయనపార్టీసభ్యులూ, బంధువులూ, హితులూ స్నేహితులూ వూదర పెట్టారు.

పెళ్ళిచేసేయవయ్యా! నాగయ్యా! వాళ్లిద్దరూ జతగా అందరికంటా పడుతున్నారు. నలుగురినోళ్లలో నానకముందు అపెళ్లితంతుకానీ ఆ అమ్మాయి మనపార్టీలో చేరింది, యెన్నికలొస్తున్నాయి. నీమేనగోడలు కనకాంగిని యెన్నికల ప్రచారానికి తిప్పుదాము ఓట్లనీ మనకేపడతాయి, మనకు మెజారిటీ వస్తుంది ప్రొపగాండా సెక్రటరీగా వుద్యోగమిద్దాము మన చేతులోవుంటుంది. మంచిగొంతు సభా పిరికికాదు. మంచి తెలుగువచ్చు. చక్కపదాలు వేసివుపన్యాసమిస్తుంది ధాటీగా మాట్లాడుతుంది బెరుకే లేదు చేతులు బాగాతిప్పుతుంది.

"చెస్తా చేస్తా కాని కనకాంగి దత్తుచేసుకోటానికి అంగీకరించాలి. నాపెద్దకొడుకు బిడ్డను దత్తు చేస్తే, దానికింక ఆస్తి అమ్ముకునే హక్కుండదు. నాకూతురు తొందరపడుతున్నది. నా మనుమరాలు చదువైపోయింది. అదెవడినో చేసుకోక ముందు అన్నకొడక్కే యిచ్చేస్తా అంటున్నది నాకూతురు. కనకాంగికి పాతకాలంనాటి బరువు నగలున్నాయని విన్నాను. కట్టాదండా

గజ్జ వడ్డాణం, జిలేబిగొలుసూ, నాగరం, చామంతి బిళ్లా వంటివి యినప్పెట్టెలో పెట్టిందే తప్పితే వంటిమీద పెట్టుకోటం లేదట ఇప్పుడా పాతసొమ్ములెవరు పెట్టుకుంటున్నారు గనకా. కనక ఆసొమ్ములుకరిగించి, కొత్తవి నేడు ఆడపిల్లలు పెట్టుకునేవి చేయించి, పెళ్లికూతురు వంటి మీదవుంచమని ఒప్పించాలి. కాబోయే కోడలు అందమైనదే, యింటికినిండుగా వుంటుంది వంటా వార్పూవచ్చుట మర్యాదలు తెలుసు. మనోహర్ నేను చెపితే అర్థం చేసుకుంటాడు. ఒకసారి పొరపాటుచేశాడా ఇంకచేయడు. సవ్యంగానే పెళ్ళిచేసుకుంటాడు అని తన అంతరంగం వెలిబుచ్చి హాయిగా నవ్వాడు తండ్రి నాగరాజు.

భార్య భర్తతో అన్ని విషయాలతో యేకీభవించిందే గాని, ఒక విషయంలోనూ తన అయిష్టత వెల్లడించలేదు.

3

యెలెక్షన్సూ వచ్చేస్తున్నాయి, వూరంతా కోలాహలంగా వున్నది పెళ్ళిచూపుల తతంగమెందుకూ? పిల్లపిల్లాడూ ఒకళ్లనొకళ్లు చూసుకుంటూ చెట్టాపట్టాలేసుకుని వినోద యాత్రలు చేస్తున్నారు.

నిశ్చితార్థం అయినట్టే పెళ్ళికూతురు ఆత్మీయులు పెళ్లికొడుకు ఆత్మీయులతో శిఖరాగ్ర సమావేశం వంటిది జరిపి, సగం నగలూ వంగ ఆస్తి తమకు చెందేట్టు చేయాలని ఒప్పందం చేసుకున్నారు పెళ్లిజరిగాక పిల్లబరువు బాధ్యతలు అత్తవారివే ఇష్టమీదే చేసుకోబోతున్నారు గనక మేము కలగజేసు

కోము దూరంగా వెళ్ళిపోతాము అనిసరప వచనాలతో సభ చాలించారు.

సగం పెళ్లి అయినట్టే అపొలాలకీ, ఆమెరాజకీయ రంగ ప్రవేశానికీ, తర్వాతామెకు చెందబోయే పదవికీ వారసుడు గూడా పుట్టబోతున్నాడనుకున్నారు.

పెళ్ళికూతురు కనకాంగి, కాబోయే అత్తవారింటికొచ్చి పొత్తు పెట్టుకున్నది. గానాబజానాసాగింది. ఇంటికి రంగు లేయించింది. దూరదర్శినికాని తెచ్చి అమర్చింది. దూరశ్రవణం పెట్టించింది. రోజూ తీపికారం వండి విందు చేసింది_ అందరికీ కొత్త గుడ్డలు కొన్నది.

అత్తయ్యా! మామయ్యా! అని సంబోధించిందివారు తృప్తిపైనారు.

## 4

బహుజనామోద పార్టీ సభ్యులు, ఒకళ్ల నొకళ్లు పలకరించుకుంటూ, పెళ్లియెందు కాగిపోతున్నదో నని ఆరాట పడసాగారు.

ఇంకా శుభలేఖలచ్ఛాత్తించలేదటయ్యా; జనార్దనం. ఆ పని నీకప్పగించారని విన్నానే. అనడిగాడు గోవిందయ్య.

"ఈడూ జోడూ. అందూఒప్పారున్న ఆశిస్తున్న మెచ్చిన సంబంధం ప్రైడూగూ్రమూవీధిన నడుస్తుంటే రతీమన్మధులు వనవిహారిని వెళ్తున్నారా అనిపిస్తుంది. అన్నాడు చెంచురామయ్య.

విందుకుపిలుస్తారనీ, పవ్వున్నం లభిస్తుంది. ఒకసారన్నా యీపొట్టనింపుదామని చూస్తున్నా దేనికాలస్యం జరుగుతున్నదీ. అనడిగాడు పొట్ట హనుమయ్య నీదంతా ఒకటే తొందర హనుమయ్యా! ముఖ్యమంత్రిపదవి నెవడన్నా నిరాకరిస్తాడూ? మనోహర్‌కి దుబాయ్‌లో పెద్ద ఉద్యోగం వచ్చింది నెలకియిరవై వేలు. వెళ్ళివుద్యోగంలో చేరాడు. పెళ్లీ అవుతుందీ విందూ యిస్తారు? వాళ్లనాన్న నాగరాజు ఫోన్‌చేసి మనోహర్ని పిలిపించి పెళ్లిచేసి పిల్లతో సహాపంపిస్తాడు. తండ్రి అంటే భయభక్తులు గదూ మనోహర్‌కీ అని సముదాయించాడు రామయ్య, చెవిటి శంకరయ్యగొణిగాడు.

ఫామిలీని మనోహర్ దుబాయ్ తీసికెళ్లాడన్నారే. ఆ అమ్మాయి కనపడటంలేదు. అఫామిలీని అక్కడే వదిలివస్తాడా మనోహర్!

చెవిటి శంకరయ్య చెవిని మెలి పెట్టాడు గోవిందయ్య.

## 5

నాగరాజుగారు ఫోన్‌చేశారు అధికారం వినిపించింది.

"యేమిటి చేస్తున్నావు మనూ? యెందుకాలస్యం? వస్తున్నానంటివే? వాళ్లు తొందరపడుతున్నారు.

మేము పిల్లను పట్టుకోలేక పోతున్నాము. వచ్చి పెళ్ళి చేసుకుని తీసికెళ్ళం భావ్యం. అందరికీ ఒప్పుదలైనా అపేస్తున్నా రేం? అని అడుగుతున్నారు. నువ్వకూడ ఒంటరిగా వుండటం మంచిది గాదు మళ్లా మూఢమివస్తుందని పురోహితుడు,

లగ్నం పెడతానంటున్నాడు. మేళగాళ్లకీ, వంటవారికీ ఫోటో గ్రాఫరుకీ బయానాయిచ్చేశాము అని చెప్పకెత్తున్నాడు.

అవతలనించి మనోహర్ గొంతు తొణక్కుండా నిదానంగా వినిపించించి.

వస్తానాన్నా? నాకు నిన్నెదిరించాలని లేదు. ఒకసారి వప్పులోకాలేశాగా, బుద్ధివచ్చింది కాని నేచెప్పేది తిన్నగా విని అర్థంచేసుకో, వచ్చి నువ్వుచెప్పినట్టు వింటా,

కనకాంగి భర్త దత్తువెళ్లాడు కనకాంగికి బావగారు న్నాడు వాడు సైకియాట్రిస్టు డాక్టర్ సుంకరరావు చేత సర్టిఫై చేయించి సర్టిఫికేట్ తెచ్చి, తన మరదలు మనస్సు వికల మైతే తన తమ్ముడు తనస్వంత ఖర్చుతో వైద్యం చేయించా డనీ, మరదలు పుట్టింటారేమీచేయించలేదనీ నిరూపించాడు అంతేగాక తనతమ్ముడు తన వంతు భూములమ్మి యిల్లు తాకట్టు పెట్టి రొఖంవట్టుకు సెట్టి నిర్మాతకావటమే గాక. యితర చిత్రాలలోషేర్లుగూడాపెట్టాడు "గుడ్డిగవ్వ" అనేచిత్రం నష్టం తెచ్చింది. అని కోర్టులో దావావేశాడట. మరదలుకు హక్కు లేమీ లేవు దత్తుచేసుకున్నా దత్తపుత్రుడికిచ్చేందుకు అప్పా అన్నాయెమో.

కనకాంగి నగలన్నీ గోల్డ్‌కవరింగ్ నగలు పుట్టింటివారూ అత్తవారూ, పనివారూ, అందురూషరీకైయే. డూప్లికేట్‌తాళలు దాచి వాటినువయోగించి తీసేశారు. మాయనగలుంచారు, రొఖ్కము పంచుకున్నారుట అంతాగప్‌చిప్‌గా జరిగిపోయింది

మీరు పెద్దమనుషుల సాయంతోవెళ్ళి నిజానిజాలు తెల్సుకో గోరతాను,

ప్రస్తుతం కనకకాంగి, యోగాధరకి తీసుకుంటున్నదనీ యోగా శ్రిమంలో వున్నదనీ వార్త అందింది.

యెంతవరకు కుదిరింది? పూర్తిగానయమౌతుందా? పెళ్ళి చేసుకుని వెంటబెట్టుకొస్తే, యిక్కడ ఆడవారినే అంగారక్షకులుగా పెట్టాలి,

వివరాలందగానే వచ్చేస్తాను. విధేయుడు మనోహర్

నాగరాజుగారి చెవులు ఘడియలు పడిపోయినై ఇంకేం వినరాలేదు,

యెన్నికలబరిలోకిదిగి, గెలవకపోగా ధరావత గూడా దక్కని వాడల్లేచూస్తూవుండిపోయాడు నాగరాజుగారు.

/o/o/